ప్రజల చేతిలో
www.ayudamdaily.com
ఆయుధం
The Common People's Voice
శనివారం | ఆగస్టు 08, 2026 | సంపుటి : 7 | సంచిక : 61 | పేజీలు : 2

నేటి సమాజంలో సాంకేతిక విద్యతోనే ఉపాధి

- నిట్ ప్రొఫెసర్ బి.స్వాతి
- కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

2 లో

రైతు సంక్షేమం.. చేనేతకు పునరుజ్జీవనం

- వ్యవసాయ, చేనేత రంగాలకు సమ ప్రాధాన్యం
- జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్, ఆయుధం: రైతు సంక్షేమంతో పాటు చేనేత రంగ పునరుజ్జీవనాన్ని కూడా సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత & జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశానికి అన్నం అందించే రైతన్నకు, వస్త్రం అందించే నేతన్నకు ఒకేసారి ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారాలకు ఎంపికైన చేనేత కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. చేనేత రంగ అభివృద్ధికి వారు అందిస్తున్న విశిష్ట సేవలు కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరం పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నైపుణ్యమైన చేనేత కళాకారులు ఏర్పాటు చేసిన 100కు పైగా స్టాల్స్‌ను సందర్శించి, వారి చేతి పనితనం, సంప్రదాయ నైపుణ్యం, ఆధునిక డిజైన్ల సమన్వయంతో రూపొందించిన వస్త్రాలను మంత్రి పరిశీలించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలు రూపొందించిన ప్రత్యేక చేనేత ఉత్పత్తులను ఆసక్తిగా వీక్షించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ ప్రదర్శన ఆగస్టు 7 నుంచి 16 వరకు కొనసాగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వానికి ప్రతీక అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, టెస్కో అధికారులు, చేనేత రంగ ప్రముఖులు, అవార్డు గ్రహీతలు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

16న సీఎం రేవంత్ పర్యటన

- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఆయుధం: ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన డిగ్రీ కళాశాల, పరకాల ఇందిరా మహిళా డెయిరీ, ఏటీసీ సెంటర్, తదితర పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నలకు భరోసా
- చేనేత రంగానికి వరంగల్ నగరం వేదిక
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో జాతీయ చేనేత దినోత్సవం

హనుమకొండ, ఆయుధం: చేనేత కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మక నైపుణ్యానికి ప్రతీక అన్నారు. తెలంగాణలో చేనేత రంగానికి విశిష్టమైన చరిత్ర ఉందని, ముఖ్యంగా వరంగల్ ప్రాంతం దేశవ్యాప్తంగా చేనేత కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, వారి జీవనోపాధి మెరుగుపడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న డిజైన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అలాగే ముడి సరుకు, రుణ సౌకర్యాలు, బీమా, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని చేనేత కార్మికుల అభ్యున్నతికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగానికి చేయూతనిచ్చే విధంగా డిపిఆర్ తయారుచేసి ఇవ్వాలని, డిపిఆర్‌ను సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చేనేతను కాపాడుకుంటూ చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికులందరికీ జాతీయ (మిగతా 2లో..)

జనగణన వివరాల సేకరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి



హనుమకొండ, ఆగస్టు: జనగణన-2027లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను పూర్తి ఖచ్చితత్వంతో, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జనగణన-2027 పనుల పురోగతిపై సమీక్షించారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్, పోస్టల్, వ్యవసాయం, మార్కెటింగ్ తదితర సామాజిక, ఆర్థిక, మౌలిక వసతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందించడంతో పాటు, సంబంధిత శాఖల రికార్డులతో వివరాలను ధృవీకరించి నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారిక యాప్, వెబ్ పోర్టల్‌నే వినియోగించాలని, యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డిలతో కలిసి హాజరయ్యారు. అనంతరం అధికారులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు కీలకమైన ప్రామాణిక సమాచార వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సంబంధించిన వివరాల సేకరణ, నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీసీ లో జిడబ్ల్యూఎంసి సీపీ రవీంద్ర రాడేకర్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, డిఐఈఓ గోపాల్, డిడబ్ల్యూఓ విశ్వజ, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జిఎం నవీన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి కడియం నివాళి

నర్సంపేట, ఆయుధం: తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళులు అర్పించారు. నల్లబెల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్నతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేసుకున్నారు. ఇంత చిన్న వయసులోనే తమ్ముడు లాంటి పెద్ది సుదర్శన్ రెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. పెద్ది లేని లోటు పూడ్చలేనిదని.. ఇలాంటి కష్టసమయంలోనే మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రొఫెసర్ కోదండరాం, స్టేషన్ ఘనపూర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత సంస్కృతి మన దేశానికి జీవకర్ర

- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, ఆయుధం : జాతీయ చేనేత దినోత్సవాన్ని (ఆగస్టు 7) పురస్కరించుకుని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన తనయ విజయలక్ష్మి నేతృత్వంలోని 'అలాయ్ బలాయ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత రంగానికి, సమాజానికి విశేష సేవలు అందించిన పలువురు పద్మశాలి ప్రముఖులను ఫౌండేషన్ ప్రతినిధులు శాలువాలతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) నేషనల్ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎల్.రమణ, రాజ్యసభ మాజీ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు చేనేత రంగుల అద్దకం జీవకర్ర అని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించి నేత కార్మికులు తయారుచేసే వస్త్రాలు దేశీయ ప్రతిభకు నిదర్శనమని అన్నారు. చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ, చేనేత కార్మికుల సంక్షేమానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. అలాయ్ బలాయ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ, చేనేత రంగాన్ని ప్రోత్సహించడం మరియు ఆయా రంగాల్లో గుర్తింపు పొందిన పద్మశాలి ప్రముఖులను గౌరవించుకోవడం తమ ఫౌండేషన్‌కు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలాయ్ బలాయ్ ఫౌండేషన్ సభ్యులు, పద్మశాలి సంక్షేమ సంఘాల నాయకులు, చేనేత ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల గుడిసెలకు ఇండ్ల పట్టాలివ్వాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చేయాలి
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య

వరంగల్, ఆయుధం: పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలివ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉరుసుగుట్ట వద్ద ఉన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్లో వరంగల్ టౌన్ పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం పార్టీ జిల్లా నాయకులు సింగారపు బాబు అధ్యక్షతన జరిగింది. జి.నాగయ్య మాట్లాడుతూ వరంగల్ నగరంలో 30 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వేలాదిమంది పేద ప్రజలు ఉన్నారని ఇంతవరకు కూడా ప్రభుత్వం వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని ఇది చాలా దారుణమైన విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందని ఆ వాగ్దానాన్ని విస్మరించిందని అన్నారు. సుందరయ్య నగర్, కారల్ మార్క్స్ నగర్, ఎన్ పి ఆర్ నగర్, ఓ ఎస్ నగర్, రఘునాథ్ నగర్, డీకే నగర్, మల్లు స్వరాజ్యం నగర్, జక్కలుద్ది, లెనిన్ నగర్, మైసయ్య నగర్, బీరన్న కుంట తదితర ప్రాంతాలలో గుడిసెలు వేసుకున్న పేదలు ఇండ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వరంగల్ నగరంలోని కార్పొరేషన్ డివిజన్లలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న న్న సమస్యల మీద సర్వేలు నిర్వహిస్తున్నామని మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, స్మశాన వాటికల సమస్య తదితర సమస్యలు దృష్టికి వస్తున్నాయని వీటన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు, నళిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, వల దాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, బషీర్, మరియు శాఖా కార్యదర్శులు శ్రీనివాస్, రమ్య, కవిత, కళ్యాణి, ఉసిల్ల కుమార్, రవి, భవాని, భాగ్య పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ

- బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్‌రావు

ఢిల్లీ, ఆయుధం: జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తులు ఉండవని బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని.. భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో భేటీ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ''తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం. కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు. భాజపాలో కొత్త, పాత నేతలు అనే తేడా లేదు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. అందరూ కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత మరోసారి ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం జరుగుతుంది. 937 మండలాలలో పార్టీని బలోపేతం చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారంటీలపై పోరాటం చేస్తాం''అని రామచందర్‌రావు తెలిపారు.

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాలి

- విద్యాశాఖ కీలక ఆదేశాలు

హైదరాబాద్, ఆయుధం: విద్యార్థుల పాఠశాల ఫీజుల వివరాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పాఠశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లోనూ పొందుపరచాలని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజుల స్ట్రక్చర్ ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

ఈనెల 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

2 లో

వారసత్వానికి ప్రతీక చేనేత రంగం

2 లో

- వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



పార్టీలకతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఆయుధం: పార్టీలకతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులను టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య తో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు



వారసత్వానికి ప్రతీక చేనేత రంగం

- చేనేత కళాకారులందరికీ శుభాకాంక్షలు
- వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్, ఆయుధం: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కొత్తవాడ జంక్షన్ గోపాలస్వామి గుడి జంక్షన్ లోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ.. మన దేశ గొప్ప సాంస్కృతిక వారసత్వానికి చేనేత రంగం ప్రతీకగా నిలుస్తోందని, మన చేనేత కళాకారుల నైపుణ్యంతో రూపుదిద్దుకునే వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి జీవనోపాధి కల్పిస్తున్న రంగాల్లో చేనేత ఒకటని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో చేనేత రంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ముద్ర రుణాలు, బున్కర్ సంక్షేమ పథకాలు, డిజిటల్ మార్కెటింగ్ వేదికలు, ఈకామర్స్ అవకాశాల ద్వారా నేతన్నలకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. సంప్రదాయ చేనేతను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆడేపు సప్న, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదాసి రాజు, మహిళా మోర్చా అధ్యక్షులు టేకుమట్ల రేణుక, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్, మిట్టపల్లి కపిల్, కొంతం సంగీత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ సంపద కార్పొరేట్లకు కాదు.. ప్రజలకే దక్కాలి

- డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ

వరంగల్, ఆయుధం: దేశాన్ని పాలించే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి కుటుంబానికి అందుబాటు వైద్యం, రైతుకు గిట్టుబాటు ధర, కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం, మహిళలకు భద్రత, ప్రజాస్వామ్య హక్కులకు రక్షణ కల్పించడమేనని అఖిల భారత యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎల్బీ నగర్‌లో నిర్వహించిన గోడలపై పోస్టర్ (వాల్ పోస్టర్) ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదని, ప్రజలందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, లౌకికత, రాజ్యాంగ విలువలు, శాస్త్రీయ దృక్పథం బలపడటమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, విద్య, వైద్యాన్ని ప్రజల హక్కులుగా అమలు చేయడం, రైతు, కార్మిక, యువజన ప్రయోజనాలను కాపాడే ప్రజా విధానాలను అవలంబించడం ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు, యువజన సమస్యలు, ప్రభుత్వ రంగ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, జగదీష్, ఎం.డి. అబ్బు, సునీల్, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

తిరుమల ఘాట్ రోడ్డులో కారు ప్రమాదం.. ఒకరి మృతి



తిరుమల, ఆయుధం: తిరుమలలో రోడ్డు ప్రమాదం జరిగింది. మొదటి ఘాట్ రోడ్డులో కారు అదుపుతప్పి పిట్టగోడను ఢీకొని 15 అడుగుల ఎత్తు నుంచి కింద పడిపోయింది. 22వ మలుపు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. బెంగళూరులోని గోట్టిగేరికి చెందిన సతీశ్ కుమార్ (72) తన కుటుంబసభ్యులతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. సతీశ్‌కుమార్‌కు తీవ్రగాయాలు కాగా.. కుమారుడు సాయి శ్రీనివాస్, కుమార్తె సింధు ఉడత్, మనవరాళ్లు తియా, నైరాకు స్వల్ప గాయాలయ్యాయి. సతీశ్‌కుమార్ చికిత్స పొందుతూ మృతిచెందారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభానికి ఏర్పాట్లు సిద్ధం చేయండి

- డబుల్ ఇళ్లలో వసతులు కల్పించాలి
- హనుమకొండ ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి
- గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో డబుల్ ఇళ్లను పరిశీలించిన ఇన్చార్జి కలెక్టర్

హనుమకొండ, ఆయుధం: కమలాపూర్ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల సముదాయంలో ప్రస్తుతం ఉన్న వసతులు, ఇళ్ల పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇళ్ల ప్రారంభోత్సవం, అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఇన్చార్జి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు వ్యాండమైజేషన్ ద్వారా ఇళ్ల కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించనున్న దృష్ట్యా సదుపాయాలను వేగవంతంగా కల్పించాలని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, ఎంపీడీవోలను ఆదేశించారు. గూడూరులో 50, మర్రిపల్లి గూడెంలో 50, కమలాపూర్ లో 302 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇళ్ల సముదాయంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

ఈ సందర్భంగా గూడూరు, కమలాపూర్, మర్రిపల్లిగూడెం గ్రామాల సర్పంచులు బండి వనజ, పబ్బు సతీష్, కదురు కవిత, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ దేవిక, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

- పశ్చిమలో అభివృద్ధికి కొత్త ఒరవడి
- బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, ఆయుధం: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 47వ డివిజన్ బోడగుట్ట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన బోడగుట్టకు పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త ఒరవడి ప్రారంభమైందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున 47వ డివిజన్ బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత వరకు పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కాలంలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడితే ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని అధికారులకు సూచించారు.

ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అవుతుందని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- కార్మికుల హక్కులను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం

వరంగల్, ఆయుధం: శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పేర్కొన్నారు. వరంగల్ ఈఎస్ఐ హాస్పిటల్ లో కార్మికుల 6 నెలల జీతాలు, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం గన్నారపు రమేష్ మాట్లాడుతూ.. ఇ ఎస్ ఐ హాస్పిటల్ లో పనిచేస్తున్న యాక్టివిటీ కార్మికులకు 6నెలల వేతనము రాక సతమతమవుతున్నారు. ఎన్ని మార్లు అధికారుల దృష్టికి కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. హాస్పిటల్ అధికారులు స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి కార్మికుల ఖాతాల్లో వేతనం వేయాలని.. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని వాపోయారు. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారాయని.. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.సతీష్, మదుసుదన చారి, జి.రజిత, ప్రవీణ్, రాజేష్, సుమలత, మౌనిక, భవితవ్యా, ఏ.రజిత, ఎస్.రజిత, రేణుక, బి.సుమలత, ఎల్.మహేష్, పి.ఆనంద్, ఐలయ్య, స్వప్న, రేణుక, చిన్న బాబు, అనిల్, పుష్పనిల, సునిత, రేవతి, మంజుల, అనిత, రమ, స్వప్న, మంజుల, శ్యామల, సరిత, వి.స్వప్న, పాల్గొన్నారు.

ఈ నెల 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

హనుమకొండ, ఆయుధం: జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి చేరుకున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లాలో కార్డుల పంపిణీకి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని 14 మండలాలకు మొత్తం 2,56,838 స్మార్ట్ రేషన్ కార్డులు అందినట్లు అధికారులు తెలిపారు. మండలాల వారీగా ఆత్మకూరు 11,641, భీమదేవరపల్లి 15,783, దామెర 9,264, ధర్మసాగర్ 17,069, ఎల్కతుర్తి 14,055, హనుమకొండ 44,283, హసన్‌పర్తి 26,220, ఐనవోలు 15,389, కమలాపూర్ 22,095, కాజీపేట 30,959, నడికూడ 11,658, పరకాల 14,714, శాయంపేట 14,884, వేలేరు 8,824 కార్డులు వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రేషన్ షాపు పరిధిలోని లబ్ధిదారులకు కార్డులు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను సమన్వయం చేసేందుకు ప్రతి మండలానికి నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, పౌరసరఫరాల శాఖ డీటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సమాజంలో సాంకేతిక విద్యతోనే ఉపాధి

- ప్రొఫెసర్ బి.స్వార్తి

హనుమకొండ, ఆయుధం: నేటి సమాజంలో వివిధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిన విద్యార్థులు ఉత్తమమైన ఉపాధి రంగాల్లో ముందున్నారని నిట్ ప్రొఫెసర్ బి.స్వార్తి అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె బిక్షాలు అధ్యక్షత నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మాట్లాడుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ప్రముఖ నిపుణులుగా రాణిస్తున్నారని తెలిపారు. మారుతున్న సమాజానికి నేటి సాంకేతిక విద్యుత్ నిదర్శనమని అన్నారు. తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉన్నదని అంతే కాకుండా విద్య ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగుతూ విద్యార్థులకు దిక్సూచిగా ఉండాలని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఓఎస్ డి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా సహకరిస్తుందని విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఇతర యూనివర్సిటీలకు దీటుగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఉపాధి పొందాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె భిక్షాలు మాట్లాడుతూ.. విద్యార్థులు అధ్యాపకులు బోధనేతర ఉద్యోగులు అందరూ ఒక కుటుంబం లాంటివారని విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ క్రీడా, సంస్కృతిక, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి లాంటి పార్టీని ఉపయోగించుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఉన్నతమైన విద్యను మీకు అందించటానికి నైపుణ్యులైన అధ్యాపకులు మన కళాశాలలో ఉన్నారని ప్రాక్టికల్, కంప్యూటర్ ల్యాబులు విభాగాల వారీగా అందుబాటులో ఉంటాయని విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ విద్యను అభ్యసించాలని ప్రైవేట్ కు దీటుగా విశ్వవిద్యాలయం ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని ముందుకు సాగుతున్నామని ప్రొఫెసర్ కె భిక్షాలు అన్నారు. విద్యార్థులకు, తమతో వచ్చిన తల్లిదండ్రులకు స్క్రీన్ పై విశ్వవిద్యాలయ కళాశాల పరిసర ప్రాంతాలను విభాగాలను ప్లేస్మెంట్ ఛాయచిత్ర ప్రదర్శనను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి సాహితీ, టి వెంకటేష్, శ్రీరామ్ జ్యోత్స్న, సీనియర్ అధ్యాపకులు, బోధ నేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

చేనేత దినోత్సవ శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించిన విధంగా చేనేత సంఘం ప్రతినిధులు చేనేత సంక్షేమానికి డిపిఆర్ తయారు చేసి అందించాలని తెలియజేశారు. జిల్లాలోని 774 మంది లబ్ధిదారులకు చేనేత భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24 లక్షల చెక్కును ఎమ్మెల్యే, ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించడంతో పాటు చేనేత రంగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించి చేనేత వస్త్రాలతో సన్మానించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల విక్రయ స్టాల్ ను సందర్శించి చేనేత చీరను ఎమ్మెల్యే కొనుగోలు చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి చేనేత రంగ పరిరక్షణ, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్, ఏడీ విజయలక్ష్మి, చేనేత సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో డా.రాజారెడ్డిని కలిసిన మాజీ కార్పొరేటర్

వరంగల్, ఆయుధం: వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా.రాజా రెడ్డి ని 37వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారిని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో డీఎంహెచ్‌వోగా బాధ్యతలు తీసుకున్న డా. రాజా రెడ్డి ని కలిసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనేక సంవత్సరాలు వరంగల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్‌గా సేవలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొనె యువరాజ్, దిడ్డి పార్థసారథి, బొల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ

వరంగల్, ఆయుధం: వరంగల్ రైల్వే గేట్ దగ్గర ప్రముఖ ఉల్లిగడ్డ వ్యాపారి బాలాజీ ట్రేడర్స్ అధినేత అంకతి రాజేందర్ కుమారుడు అంకతి ప్రవీణ్ కుమార్ గుండెపోటుతో మరణించారు. కాగా, ఏకశిలా నగర్లోని వారి నివాసం నందు వివిధ సంఘాలు, దామర చెరువు స్విమర్స్ అసోసియేషన్ సభ్యులు, ఉల్లిగడ్డ వ్యాపారుల సంఘం సభ్యులు, రైల్వే గేట్ హమాలి సంఘ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నగరంలో గల ఉల్లిగడ్డల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా 12 గంటల నుండి దుకాణాలు మూసివేశారు. మృతుడి తండ్రి అంకతి రాజేందర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేర్ల అనిల్ కుమార్, పస్తం బిక్షపతి, కేదాశి రాజేష్, జక్కుల రాందేవ్, కోరే రవి, జ్ఞానేశ్వర్, చిన్న రాములు, సురేందర్, రమేష్, అశోక్, కుమార్, వేణు, రవి, పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695